**పత్రికా ప్రకటన** **తేది.02-04-2018.**

## దొంగిలించ బడిన పర్సును 30 నిమషాలలో ఛేదించిన ఇబ్రహీంపట్నం పోలీసులు

ది. 02. 04. 2018వ తేది ఉదయం సుమంరు 07. 15 గంటల సమయంలో మచిలీపట్నం నుండి హైదరాబాద్ వైపు తమ కారులో వెళ్ళుతున్న కుటుంబ సభ్యులు ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధి ఇబ్రహీంపట్నం రింగు సెంటర్‌కు వచ్చు సరికి కారులోని ఒక మహిళ బాతురూమ్‌కు వెళ్ళు నిమిత్త తమ కారును అపి బాతురూముకు వెళ్ళ వచ్చు సరికి కారులో ఉన్న బంగారు వస్తువులు కలిగిన చిన్న పర్సు రోడ్డుపైన పడి ఉండి దానిలో బంగారు వస్తువులు లేకపోవడం గమనించిన ఆ మహిళ వెంటనే ఇబ్రహీంపట్నం పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగింది. వెంటనే అప్రమత్తం అయ్యిన బ్లూకోట్ సిబ్బంది సంగటన స్థలానికి చేరుకుని విచారించడం జరిగింది.

విచారణలో...సంగటనా స్థలానికి చేరుకుని బ్లూకోట్ సిబ్బంది చుట్టు ప్రక్కల వారిని విచారించగా అక్కడ ఉన్న వారు ఒక చిన్న కుర్రవాడు ఇటుగా వెళ్ళి నట్లు చెప్పగా అంతట అప్రమత్తం అయిన బ్లూకోట్ సిబ్బంది ఆ చిన్న కుర్రాడి గురించి గాలించగా సదరు కుర్రవాడు ఫెర్రి వైపు గల చెరువు కట్ట మీద ఉంటాడని స్థానికులు చెప్పగా వెంటనే వెళ్ళి విచారించగా సదరు చిన్న కుర్రాడు తీసినటువంటి బంగారు వస్తువులు తన తల్లికి ఇవ్వడం జరిగింది. వెంటనే చిన్న కుర్రవాడి తల్లి పోలీసు వారిని చూసి ఆ బంగారు వస్తువును పోలీసు వారికి అందచేయడం జరిగింది.

ఈ సందర్భంగా చాకచక్యంగా వ్యవహరించి పర్సు పోయిన 30 నిమషాల వ్యవధిలో చేదించిన బ్లూకోట్ సిబ్బంది పి.సి-2787 శ్రీ విష్ణును, హెచ్.జి-55 శ్రీ మురళీలను పోలీస్ అధికారులు అభినందించడం జరిగింది.

--xx--